# జోగయ్య మూడో పెళ్లి ★

రచన :
... ధవళేశ్వరపు నరశింహమూర్తి ...

అవి సంక్రాంతి పండుగ దినాలు. విజయ నగరం పూర్ణా హాలులో బాలనాగమ్మ ఫిలింకు చాలా రష్‌గావుంది. ఏలాగో తంటాలుపడి పరిచయస్థుడైన బుకింగుక్లర్కు ధర్మాన బాక్సు టికెట్ సంపాదించి లోనికిపోయి హాలులో కూర్చున్నాడు వరద.

అది పండుగ వెళ్ళిన రెండవదినం.

హాలునిండా జనం కిటకిటలాడుతున్నారు. ఒకప్రక్క పాన్, బీడీ, సిగరెట్, యింకొక ప్రక్క చాయ్, సోడా, పల్లెటూరిప్రజలు.

ఆ హాలంతా ఇసుకవేస్తే రాలకుండా చాల గోలగావుంది.

ఇంతలో దీపాలు ఆరిపోయాయి. ఎక్కడ గోల అక్కడే మాయమైంది. ఫిలిం చూపటం మొదలుపెట్టినా ప్రేక్షకులు వస్తూనే వున్నారు. ఏదో సదవకాశము మించిపోయినట్లు బాక్సు మొదలు ఆఖరిమెట్టువరకు ఖాళీ లేకుండా వుంది. మీద ఫేన్ తిరుగుతూనేవుంది. తెరమీద వార్ రీలు తిరుగుతోంది.

సామాన్యంగా బాక్సుకు ప్రేయసీ ప్రియులు (Spouse) వెళ్ళాలిగాని, ఆవేళ రష్ మూలానా అందరూ వచ్చేశారు.

ఫిలిం మొదలుపెట్టిందిమొదలు దర్శకుని ప్రతిభ ఎట్లావుందునా అని, మరో దృష్టి, రెండో అభిప్రాయం లేకుండా చూస్తున్నాడు వరద.

"విశ్రాంతి" అంటూ లైట్లన్నీ ఒకేసారి వెలిగాయి.

ప్రక్కకు చూసేసరికి ఒకయువతి.

తనలో ఎక్కడలేని ఆశ్చర్యము, సిగ్గూ కలిగాయి.

ఎవరా యువతి ?

మగవాళ్లెవరూలేరూ ? అన్న ప్రశ్నలు అతనిలో నాట్యమాడాయి.

ఆప్రక్క ఈప్రక్క చూస్తే ఎవరూలేరు. ఆమె ఒక్కర్తే వుంది. సరే, ఎవరైతే మనకేం అనే సర్దుబాటుమీద బయటికి వచ్చేశాడు వరద.

10 నిమిషాలు గడిచాయి.

తనూ చాయ్ త్రాగి, ఆ యువతి ఎవరో, ఆమె నెట్లా పరిచయం చేసుకోవడమో అనే ఆలోచనల్లో వెళ్లేసరికి దీపాలు ఆరిపోయినవి. తొందరగా వెళ్ళడములో ఆమె భుజానికి అతనిచేయి తగిలింది.

"కనబడ్డంలేదా?" అందావిడ.

"పొరపాటే" అన్నాడతడు.

మరో కొంతసేపు ఆ ఫిలింకు వారి దృష్టి పోనిచ్చారు. గాని ఆయనెవరా ? అని ఆమె మనసు.

ఆమె ఎవరైయుండును అని అతడూ తెరమీద బొమ్మలతోనే ఆలోచనలు పోనిస్తూ, మధ్యమధ్య తడబడుతూ, ఒకర్నొకరుచూసుకుంటూ మథనపడుతున్నారు.

ఆవిధంగా ఓ అరగంట గడచింది.

తుదకు ఆమెయే చొరవచేసి,

"సార్, రాణిసంగును మాయలమరాఠీ కోతిగాచేసి, తిరిగి మనిషిని చెయ్యటం చూపలేదేమండీ?" అని వీణమీటినట్లు అందావిడ.

అది తనకేనని, తెలిసికూడా, ఆమెచే యింకా పిలిపించాలన్న తలంపుతో మిన్నకున్నాడు.

"ఏమండి మిమ్మల్నే?"

"..................."

"పలుకరేమండి?"

"..................."

"ఇంకా వినిపించలేదా?" అంది అతడి భుజముమీద చేతితో తట్టుతూ.

ఆకరస్పర్శకు వరదప్రాణాలు చిందరవందరైనవి. ఏదో ఆలోచనాసముద్రంనుండి బయటకు చేరినట్లు, కర్చీఫుతో మూతిని తుడుచుకుంటూ, సగర్వంగా,

"ఏమిటీ?" అన్నాడు.

ఆమె రొట్టె నేతిలో పడిందిరా అనుకుని, "రాణిసంగును మాయలమరాఠీ కోతిగా చేసి, తిరిగి మనిషిని చెయ్యలేదేమండీ"

"ఇదేనా? యిలాంటి లోపాలు ఎన్నో వుంటాయి, ఇదొక లెక్కటండి. అదేగాకుండా, యీకథ అంతా తీస్తే, యీ మూడు నాలుగు గంటల్లో నెరవేరుద్దీ" అని వూరుకున్నాడు.

"బోధపడింది మీరుచెప్పేది" నవ్వుతూ అందామె.

"చూడండితక్కినకథ ఎట్లావుంటుందో" అనడంతో ఆమెముఖం తెరదెసకు త్రిప్పింది.

"బలేయుక్తిగా జవాబిస్తున్నదే, నిజంగా ప్రశ్నకోసమా? లేక నాతో మాట్లాడే అభిప్రాయంలో కలుగజేసుకుందా? కనిపెట్టాలి. డబ్బున్న యువతివలెనేవుంది వేషం. మొత్తం మీద చాలా గడుసుపిల్లలాగేవుంది. ఏదీ లేకపోతే ఆ చొరవచేసి నాతో మాట్లాడ్డమేమిటీ, కొంపతీసి నావేషం ఆమెని లవ్‌లో దింపించిందేమో ఏమో. ఏ పుట్టలో ఏ పాముందో" అని ఆలోచిస్తూ ఆమె వాలకాన్ని గమనిస్తున్నాడు వరద.

ఆమె కూడా వరదలో కలిగిన మార్పును గ్రహించి పరీక్షగా చూట్టం మొదలెట్టింది. ఒకోసారి యిరువురి చూపులు కలసిపోయేవి.

మరి వరదకు సినీమా చూడ్డానికి మనస్సుపోలేదు. అందరూ తెరమీద బొమ్మలను చూస్తుంటే, తను ప్రక్కనున్న ఫిమేల్ను పరకాయించి చూస్తున్నాడు. వయస్సుకు తగ్గ అంగసౌష్టవంకల్గి మిసమిసలాడే, యౌవనములో, గులాబీ మొగ్గలాంటిబుగ్గలు, పద్మాల్లాంటికళ్ళు, నవ్వితే సొట్టలుపడే చెక్కిళ్ళు, అప్పటి ఆ ఫిలింలో బాలనాగమ్మను సరిపోల్చుకున్నాడు.

ఫిలింలో కథ నడుస్తునేవుంది.

ఆమె స్నేహాన్ని అభిలషించాలని, మనస్సులో ఉర్రూతలూరుతునే వుంది. ఏదో ప్లానులు అల్లుతునే ఉన్నాడు.

ఆట పూర్తయింది.

లైట్లన్నీ ఒకేసారి వెలిగాయి.

ప్రేక్షకులు ఒక్కొక్కరు వెల్తునే వున్నారు.

అతనిట్లా ఆలోచనలు దొర్లించుతూంటే, ప్రక్కనున్న సుందరాంగి మాయమయింది. ఆమెను కలుసుకోవాలని ఉబలాటం అతనిలో నాట్యమాడింది.

ఏలాగ వెళ్ళిందో మైకంకమ్మినట్లయింది. సరే పోతేపోయింది. వెంటాడితే సరి నిమిషంలో కలియవచ్చు అనుకొని లేచిపోతుండగా కాలికేదో తగిలింది. తీసిచూడగా విలువైన కర్చీపు. దానిలో మూట మనిపర్సుంది.

"పాపం ఎవరిదో కదా? ఈ అమూల్యమైనవస్తువు" అనుకొని భద్రంగా కోటుజేబులో యిముడ్చుకొని, ఆ మంజులవాణిని కలుసుకొనే ఉద్దేశంలో వడిగా నడచి హాలు బయట చేరాడు.

"ఆకలి రుచిఎరుగదు—నిద్ర సుఖమెరుగదు—వలపు సిగ్గెరుగదు" అన్నట్లు తికమకలుపడి ఆ యువతి దర్శనార్థం ఆ హాలు చుట్టూ ముమ్మారు ప్రదక్షిణం గావించాడు.

చూచిన ప్రేక్షకబృందం తిరోహితులగుట, క్రొత్త ప్రేక్షకాగమనం జరుగుతుంట వున్న జట్కాలన్నీ ఉడాయించాయి.

ఇంకాకొంతదూర మెళ్ళిచూస్తే—

ఒక్క జట్కా కనిపించింది. దాన్ని చూడ్డంతోటే ఎక్కడలేని ఉత్సాహం కలిగింది. దగ్గరగావెళ్ళి చూసేసరికి, బండి ముందు ఆ యువతే కనిపించింది.

ఆడబోయినతీర్థం ఎదురైంది అన్నట్లు అతనిలోవున్న నరాలన్నీ ఒకేసారి పనిచేసాయి. గాని, ఆవిడను కలుసుకోవడమెట్లా?

దానికితగిన ఎత్తుఒక్కటే, జట్కావాలాను పిలిస్తే సంగతి బోధపడుతుంది అనుకొని,

'ఏయ్ జట్కా'

'ఏం బాబూ?'

'ఇట్లా తీసుకురా?'

'ఈ అమ్మగారు బేరమాడ్తున్నారు.'

'ఆలాగా' అంటూ ఏదో ఆలోచిస్తూన్నట్లు అక్కడనే నిల్చున్నాడు.

అతన్ని చూడగానే, అమూల్య వస్తువు లభించినట్లు నవ్వుతూ ఆ జట్కాముందున్న యువతి, "ఏమండీ వెనుక పడిపోయారు" అంది.

"ఏమిలేదండి టిక్కెట్టాగాను ఆలస్యమైంది"

"సరేగాని, ఓసంగతడుగుతాను ఏమీ అనుకోరుకదా?" నవ్వుతూ,

"ఏమిటది?" అన్నాడు ఆశ్చర్యంగా.

"ఏమైనా అనుకుంటారేమో?"

"అనుకోవడం దేనికి చెప్పండి."

"బాక్సుమీద కర్చిపుతో పర్సు పడిందండి. ప్రక్కనే కూర్చున్నారని ప్రశ్నించా, మీరుగాని చూచినారా?"

అప్పటి ఆమె ముఖలావణ్యము, సినిమా హాలు లైటుకాంతి ఆమె ముఖంమ్మీదపడి ఆమెకో నూత్నఅందం చేకూర్చింది.

ఆమె ఎవరో గృహిణికిమల్లె వుంది అని ఆలోచిస్తూన్నాడు.

"ఏమండి ఏమిటాలోచిస్తున్నారు?"

"అబ్బే ఏమీ లేదండి, నాకు కనబడలేదు. ఎట్లాపోయిందా అని"

"ఒడిలో వుంచుకున్నా, తొందరలో లేచివచ్చినప్పుడు ఓస్నేహితురాలిని మీటయే ఉద్దేశంలో త్వరగా వచ్చేశాను. ఆ కర్చిపు పర్సు పడిపోయింది. తీరా యిక్కడకు వచ్చి చూస్తే లేదు."

"అయ్యో, ఆలాగునా, నాకు చాలా తొందరపనివున్నా, మీకోసం చూచివస్తాను. యిక్కడే వుంటారుకదూ?"




బాలసుధ

నేటి బాలపాపలే రేపటి పౌరులు. బాలపాపలే దేశానికి సంపద.

వారి ఆరోగ్యమే దేశానికి ఐశ్వర్యం.

అట్టి బాలపాపల బలారోగ్యాన్ని పెంపొందించే మిఠాయివంటి తియ్యని మందు. ఇదిమలయాళ మూలికలచే తయారుచేయబడినది. దుర్బలులైనవారు మేహకాకచే బక్కచిక్కినవారు గజ్జి తీట గజ్జి అజీర్తివాయువుతో పొడిదగ్గుతో మలబద్దకంతో విరేచనాలతో నీటిచురుకుతో బాధపడు బాలబాలికలచే ఈమందు సేవింప చేయడంవల్ల ఆ వ్యాధులన్నీ నయమై వారు పుష్టితుష్టి పొంది బాగుగా యెదుగుదురు. ఎట్టి రుగ్మత లేనివారుకూడ దీనిని నిరభ్యంతరముగా వాడవచ్చును. దీని సేవతవలన వారికి రక్తపుష్టి హెచ్చి జ్ఞాపకశక్తి పెంపొందును. చదువుకొను బాలబాలికల మెదడుకు రసాయనంగా వుంటుంది. 3 ఏళ్ల బిడ్డనుండి వాడవచ్చును. టిన్ను 1-కి రు. 3—0—0

ధనలక్ష్మి అండు కో., :: సౌకారుపేట పోస్టు, :: మదరాసు.

"మీకీ శ్రమ కలుగజేసినందుకు మరేమీ అనుకోవద్దు."

"అబ్బే ఎంతమాట, నాపనొకటీ, మీ పనొకటీనా?" అని ఆమెను అచ్చట వదలి హాలులోనికిపోయి, ఓపావు గంటవరకూ ఆ హాలులోవున్న టీస్టాలులో కూర్చుని, నిజంగా పడిపోయిందా? లేక నన్ను కలుసుకోడానికా? యీప్లానువేసింది అని ఆలోచించుకొంటూ బయటకువచ్చి,

"దొరికిందండీ, ఇదేకదూ?" అన్నాడు ఆత్రుతగా వరద.

"Thanks మీ ఉపకారం యీ జన్మలో మరువలేను. మీరుణం ఎట్లా తీర్చడమో? ఏమి చెయ్యడమో? ఏమీ తెలియకుండా వుంది"

"ఇదేమి గొప్పకార్యమని అలా పొడుగుతారు. సరే మీయిష్టం."

"నామీదేఆబాధ్యత ఉంచారన్నమాట" "అన్నమాటే." అనేసరికి ఇద్దరకూ నవ్వు వచ్చింది, యిద్దరూ నవ్వుకున్నారు. ఆ ఇద్దరి నవ్వును చూచిన జట్కావాలాకు కూడా నవ్వు వచ్చింది.

"నే వెళ్లొస్తా" ఏలాగో అనగలిగాడు వరద.

"అబ్బే వేరేబండి ఎందుకు? అభ్యంతరమేముంది. ఈబండిమీదనే రండి. నేను మా యింటివద్ద దిగిపోతాను. మీరలాగు వెల్దురుగాని, ఏమంటారు?"

"ఆల్ రైట్, మీరన్నదానికి నేనుమాత్రం కాదంటానా?"

ఆమె జట్కా ఎక్కింది. వరద కూడా కూర్చున్నాడు.

"బాబూ యింక పోనిచ్చేదా" అన్నాడు జట్కావాలా.

"ఊఁ, పోనీయవోయ్" అన్నారిద్దరూ.

జట్కా వడిగా నడుస్తోంది. 5 నిమిషాలు నిశ్శబ్దం. ఎవరూ మాట్లాడలేదు.

జట్కా కుదుపులకు ఒకరి శరీరాన్ని మరొక శరీరం రాపిడి కలుగకపోలేదు.

"మీరేవీధిలో వున్నారు?" అని అతడు.

"తినబోతూ రుచి అడగడమెందుకు లెండి" అంది ఆమె.

"ఏమంత చిరాకుగా మాట్లాడుతున్నారు?"

"ఏమీ లేదు——"

"మరి మీరేవీధిలో వున్నారో చెప్పేరు కాదు."

"చెప్పక తప్పతుందా?"

"చెప్పాలంటే చెప్పండి, లేదా అంటే నిర్బంధమేమీలేదు."

"కోపమొచ్చిందా?" కనుబొమ లెగరవేస్తూ,

"కోపమెందుకు?"

"వినండి ఫూల్ బాగ్ రోడ్" అనేసరికి జట్కావాలాకు అంతకుముందు చెప్పివుండుట మూలాన ఆవీధికే పోనిచ్చాడు జట్కా.

"అమ్మగారూ, ఇంకెంత దూరం?"

"ఆ కనబడే నీలిరంగు మేడ"

"అప్పుడే వచ్చేశామన్నమాట మరచాను. మీ పేరేమిటో చెప్పారుకాదు."

"పార్వతి" అనడంతోనే యిల్లురావడం దిగిపొండమ్మగారూ అని జట్కావాలా కేకవేయడం ఒకేసారి జరిగాయి.

ఆమె జట్కాదిగుతూ, "మీపేరు చెప్పేరుకాదు" జట్కావానికి డబ్బులిస్తూ అంది.

"పుచ్చుకోకోయ్, ఆ డబ్బులు నేనిస్తా" అనగానే వాడూరుకున్నాడు. వరద జట్కా దిగేడు, కాస్సేపు జట్కావాని డబ్బుల గురించి నేనిస్తానంటే నేనిస్తానని వాదాల్లో పడ్డారు. ఆమె యివ్వకుండా చేసేసరికి బ్రహ్మాండం బద్దలయింది.

"మీ పేరు?" అంది మళ్ళీ ఆవిడ.

"వరదరావు" అంటుండగనే ఆమె దిగింది 'శలవ్' అంటూ,

"వస్తామరి మరచిపోకండేం" అని వరద.

"ఎంతమాట మీ ఉపకారం మరువగలనా, తప్పకుండా రేపు యిక్కడికి రండి సాయంకాలం."

"...................."

"ఏమిటి ఆలోచిస్తున్నారు. వస్తానని ప్రామిస్ చేయండి" అంది నవ్వుముఖంతో.

"అలానే వస్తాలెండి" అని ఆమెచేతిలో చేయివేసాడు వరద.

జట్కా ఎక్కి పోనీయవోయ్ అనగానే బండి నడిచింది. ఆమె లోనికి వెళ్ళిపోయింది.

జట్కాలోపోతూ ఇట్లాలోచించసాగాడు. ఏమిటో సినీమాకు వెళ్ళే సమయంలో ఆనేకులు కలుస్తారుగాని, ఈవిధంగా తలవని తలంపుగా, సినీమా మేట్సు లభించడం దుర్లభం. ఆవిడ చాలా ఉత్తమురాలుగానేవుంది. లేనిచో అంత ఆదరాభిమానాల్తో మాట్లాడుతుందా? చేస్తే యిలాంటివాళ్ల సాంగత్యమే చేయాలి అనే ఆలోచనల్లో తనెంతదూరం వచ్చింది తెలియలేదు. బాబుగారు యిదేనా మీయిల్లు. జట్కావాలా అనడంతో ఇదే నోయ్ అంటూ బండిదిగి బాడుగ లిచ్చి సాగనంపి లోనికిపోయి డ్రస్సు మార్చుకుని మంచం చేరేడు. కొంతసేపటివరకు పిచ్చి వూహాలు బయలుదేరడాన్ని నిద్రరాలేదు. కాస్సేపయాక తెలీకుండానే నిద్రాదేవి ఆహ్వానించింది. తెలవారుజాము ఆ నిద్రలో కల, ఆమె యింటికివెళ్ళినట్లు, కులాసా కబుర్లతో వెళ్ళబుచ్చినట్లు మధురాతి మధురమైన స్వప్నం.

'ఏంరా, ఇంకా లేవలేదు' ఆ శబ్దమువిని కంగారుతో లేచిచూసేసరికి, సూర్యకిరణాలు కిటికీగుండా లోపలజొరబడ్డాయి. 7½ గంటలయింది. ఏలాగో శక్తితెచ్చుకునిలేచి, కాలకృత్యాలు తీర్చుకుని, కాఫీ సేవించేసరికి సరిగ్గా ఎనిమిది గంటలు కొట్టినది.

[మిగత వచ్చేసంచికలో]

కల్పితం :

# జోగయ్య-మూడో పెళ్లి

రచన :
... ధవళేశ్వరపు నరశింహమూర్తి ...

వరదరావుకు పదునైదు దినాలలో "డబల్ లాఫ్" పడుట ఆదినమే సినీమా ప్రోగ్రాం అతనికి పరిపాటయింది. మనసు పార్వతిని చూద్దామని ఉవ్విళ్లూరుతుంది గాని, ఆవిడ సాయంకాలం రమ్మన్నది. అతని కీవేళ ఫస్టు నైట్ డ్యూటీ.

"ఇప్పుడే వెళ్తే ఆవిడ ఏమనుకుంటుందో, అనుకుంటే మనకేం!" అని వరద, పార్వతి ఇంటికివెళ్లే ఆలోచనల్లోస్నానంచేసి స్పెషల్ టాయిలెట్ అయి నడచివెళ్ళడమా? లేక ఏలాగు వెళ్ళడం? అనే విషయంగురించి కొన్ని నిమిషా లాలోచించుకొని, నడచివెళ్ళాలనే నిర్ధారణలో, బాటాషపల్ బనాయించి బయలుదేరి తిన్నగా బజార్లో చేరేడు.

ఆమెకు బహుమతిగా ఏమి పట్టుకెళ్ళాలి? లేక రిక్తహస్తాల్తో వెళ్ళడమా? అని తనలో తనే తర్జన భర్జన పడుతూ, "ఖాళీ ష ర్ట్ క్ర్రియాలు, శూన్యహస్తాలు అన్నట్లు పనికిరాదు. ఆమెకు ప్రీతిగా వుండే వస్తువేదేని తీసుకెళ్ళాలి, అప్పుడు మనగొప్ప" అనుకుంటూ ద్వారకాభవన్‌లో గర్భపూజ నెరవేర్చి బట్టలకొట్టుకు దారితీశాడు. తిన్నగా ఆనంద వస్త్ర నిలయంకు వెళ్ళి, తగిన శార్క్‌క్లాత్ సంపాదించి పూల్‌బాగ్‌రోడ్ దారితీశాడు, గతరోజురాత్రి చూచిన యింటికి వెళ్ళిచూస్తే—తలుపు చేరవేసివుంది. ఎవరూ కనిపించలేదు. తలుపు తీసుకుపోవటం మంచిది కాదని, లోపల ఎవరేని వుంటే తప్పని యెంచి—

"ఏమండోయ్......" అంటూ తలుపు గ్రుద్దేడు.

"ఎవరు వారూ? వస్తున్నా" అన్న జవాబు వచ్చింది. పరిచయమైన కంఠం వినే సరికి, వరద ఆనందం మితిమీరింది.

పార్వతి గబగబా వచ్చి "ఓహో—మీ రేనా?" అంటూ ఆనందంతో, "దయ చేయండి" అని లోనికి ఆహ్వానించింది.

అన్నరసంకన్నా, ఆదరణ రసం మే లంటారు. వచ్చిన మనిషిని గౌరవించి కూర్చోనియోగించి కొంచెం మంచినీళ్లు యిస్తే చాలు భోజనం పెట్టినంత ఫలితం.

ఆమె అతన్ని తిన్నగా ఓగదిలోకి తీసుకు వెళ్ళి అక్కడున్న కుర్చీలో కూర్చోబెట్టి ఆమె మరోగదిలోనికి వెళ్ళిపోయింది.

తిరిగి ఎంతకీ ఆమె రాలేదు. చల్లగా అరగంట గడిచింది. ఈలోగా వరద ఆగోడకు ఉంచబడిన ఫోటోలను తిలకిస్తూ, "ఈమెకు మరెవరూ లేరా? ఉన్నట్లు అలికిడిలేదే!" అంటూ ఆలోచించటం మొదలెట్టాడు.

"చాల ఆలస్యమయింది మన్నించాలి." అంటూ ఏవో కొన్ని ఫలహారాలు ట్రేతో కాఫీ తెచ్చి కుర్చీముందున్న బల్లపై వుంచి, "పుచ్చుకోండి. ఇంతకన్న నావల్ల యేమౌ తుంది" అంటూ చిరునవ్వు చిలకరించింది.

"ఏమిటో మీరు తల్చుకుంటే కానిపనం టూ వుంటుందా? మగనిని బ్రతికించుటకు సావిత్రి ఎంత కష్టపడిందో చూచారా" అన్నాడు ఛలోక్తిగా.

"అప్పటి కాలం వేరు, నేటిదినాలువేరు. నిన్నటిదినం నేడు కాదు, నేడు రేపవదు. నిజమేనాండి" అంటూ దగ్గరున్న కుర్చీ లాక్కుని బల్లముందు కూర్చుంటూ "కాఫీ చల్లారిపోతుంది పుచ్చుకోండి" అన్నది.

"ఇంత యింటిలో మీ రొక్కరూ ఎట్లా వున్నారు?"

"ఎవరూ లేరనుకున్నారేంటి, మా వారున్నారుగా"

"ఉన్నారా? ఎక్కడ, ఏమి పని చేస్తున్నారు?" అని వరద ఆతృతపడుతుంటే—

"ఎందుకట్లా గాబరా పడతారు, వారిప్పుడు వూరిలో లేనిదే, టిఫిన్ తిని కాఫీ త్రాగండి కాస్త దేహం చల్లబడుతుంది."

"మీరుకూడా తీసుకుంటేనే?"

"మీరు నన్ను ఆవిధంగా పిలువకండేం, పేరుతో పిలిస్తే చాలు."

ఆమె బలవంతాన కాఫీ టిఫిన్ తీసుకున్నాడు.. ఆమె కూడా అతనితో తప్పని సరిగా, కొంచెం వంతు కలిపింది, కాఫీ టిఫిన్లకు.

"నాకు టైమయింది పోయివస్తా"

"ఇప్పుడేనా? యింటివద్ద పిల్లా జెల్లా వున్నారా" అంది నవ్వుతూ పార్వతి.



ఆమెతోపాటు అతడు కూడా గట్టిగా నవ్వటం మొదలెట్టాడు. కాసేపు అయిం తర్వాత అడగమరచాను.

"మీారేం పనిచేస్తున్నారు."

"ఇక్కడ స్టేషనులో చిన్నమాష్టరు పని చేస్తున్నా. సాయంకాలం నాల్గు గంటలకు పనికిపోవాలి, రేపు తప్పకవస్తా, మరేం అనుకోవద్దు."

"మీారలా అంటుంటే, నే నేమనగలను, అంతకంటే అధికారము యీ నిర్భాగ్యురాలి కున్నదా"

"ఎంత పెద్దమాటన్నారు. రేపు వేగిరం వస్తాను"

"సరే! రోజూ ఒకసారి తప్పక దర్శనం యివ్వాలి"

'అలాగే' నంటూ లేచాడు. ఆమె సాగనంపింది.

వరద పోతూ కోటుజేబులో చేయివుంచి "ఇంతా కష్టపడి కొని ప్రజంటుచేయకుండా రావడమైంది. ఎంతపొరపాటు. సరే, అయిన దానికి ఆలోచన ఏమిటి? రేపు ఏలాగు వెళ్లాలి. అప్పుడు మరచిపోకుండా యిచ్చే యాలి, ఇంతకీ అది వేళావిశేషమే, బలే లక్కీ అనుకుంటూ వరదరావు దారిలో ఆలో ఆస్తూ ఇల్లు జేరేడు. భోజనంచేసి తన బెడ్ రూమ్‌లోనికి పోయి, హాయిగా పండుకున్నాడు.

పార్వతి ఆనాడు హుషార్‌గా అన్ని పనులు చేసింది.

వరద పోయాక అతన్నిగూర్చిన ఆలోచనల్తో ఆదినాన్ని దొర్లించింది. మరుదినంనుంచి రోజూ ఇద్దరు కలుసుకోటం తప్పటంలేదు.

రోజులు దొర్లుతున్నకొలదీ పార్వతి వరదరావుల స్నేహం బలమైంది.

ఒక స్త్రీ ఒక పురుషుని సహవాసం చేస్తే అది ప్రేమ, కామం అంటారు.

ఒక మగవానితో యింకో మగవాడు స్నేహంచేసి తిరిగితే, అభిమానంతో కూడుకున్న స్నేహం అది.

అదే విధముగా వీరిద్దరి హృదయాల్లో ప్రేమబీజాలు నాటుకున్నాయి. తుదకేవిధముగా మారుతుందో.

వారం దినాలు వడిగా తిరిగిపోయినవి.

వారిద్దరి హృదయాల్లో వసంతకాలం వూగిసలాడుతుంది. కాలం యథావిధిగా నడుస్తోంది.

ఆనాడు సెకండ్‌నైట్ అగుట మూలానా, వరద ఉదయం పది గంటలకు స్పెషలు టాయిలెట్, డీసెంటుగా మేకప్‌చేసుకుని, పార్వతియింటికి దారితీశాడు. తాను గత వారంలో కొన్న చీర, జాకెట్, గుడ్డపొట్లం చేతబుచ్చుకొని వడిగా దారితీశాడు.

ఆరోజు అతని డ్రస్సు ఫిఫ్‌టీమోపలుగా వుంది. త్వరలోనే ఆ యిల్లు చేరుకున్నాడు.

పాపం తలుపు దగ్గరగా వేసివుంది.

బయట ఎవరూ లేక, ఓ నిముషంపాటు నిల్చుని, తలుపు నెమ్మదిగా నెట్టేడు, తలుపు తీసి వుండడాన్ని లోనికిపోయి, తలుపు యథాప్రకారంగా నొక్కి లోనికి వెళ్లేడు. ఎవరూ అలికిడి లేదు.

కాస్సేపు ఆ హాలులోవున్న కుర్చీలో కూర్చున్నాడు. కాని ఎవరూ కనబడలేదు. అయినా ఇంతదూరమువచ్చి యింట్లో ఎవరూ లేరనుకోడం చాలా పొరపాటు. ఎవరూ లేకపోతే తలుపు ఎట్లా తీసివుంటుంది. అని లేచి తన చేతిలోవున్న పొట్లం కుర్చీమీాద వుంచేడు. లోనికి బయలుదేరేడు.

ఆగదిలో కూడ మనిషిజాడ లేదు.

ఏవో కొన్నిసామానులు దోమతెరతో అలంకరించబడిన మంచం కొన్ని పెట్టెలూ వున్నాయి. అక్కడినుండి ఎదురుగావున్న ఇంకో గదిలోనికి వెళ్లాడు. అక్కడా ఎవరూ లేరు.

అరే, తలుపులన్నీ బారుగా తీసి వున్నాయి. ఎవరూ లేరే?

బయటికి వెళ్ళివున్నారేమో అనుకొంటూ ఆగదిని కూడా కలయచూచేడు. ఆశ అంతా నిరాశగా మారింది గాని అతని ఉబలాటం తగ్గలేదు. దొడ్డిదారితీశాడు. కొంతదూరమే వెళ్ళి ఆగి, వెళ్ళడమా, మానడమా, ఆలోచనలో అక్కడనే నిల్చుండిపోయినాడు.

ఇంతలో,

పార్వతి స్నానాలగదిలోంచి వివస్త్రయై, ఇంట్లో ఎవరూ లేరనే ధైర్యంతో వడిగా వచ్చేస్తూ తలవని తలంపుగా తారసిల్లిన వరదరావును చూచి, విస్తుపోయి తన శరీరాన్ని ఒకసారి చూచుకుని, సిగ్గుతో తలవంచుకొని, "మీారేనా?" అంటూ నవ్వుతూ లేడిపిల్లలా వడిగా అతన్ని తప్పించుకొని గదిలోనికి పోయి, తొందరగా చీరకట్టుకుంటోంది.

వరద చాలా తప్పుపని చేసినవానివలె, అల్లాగే నిల్చుండిపోయాడు. అతను తిరిగి ఎప్పటికి రాకపోవడాన్ని గమనించి,

"ఏమండి అట్లా వుండిపోయినారేం? రాండి పర్వాలేదు" అని ఆమె పిలవడమే తడవుగా, లోనికి వచ్చాడు. అతని మనసులో ఎన్నో ఆలోచనలు. అప్పటికింకా ఆమె చీర కట్టుకోటం పూర్తికాలేదు.

"ఆ మంచంమీాద కూర్చోండి" ఆమె అనడం తడవుగా తను కూర్చున్నాడు.

అతని ఎదురుగానే ఆమె ఒక్కొక్కదుస్తు ధరిస్తూవుంది.

వరద చూసీచూడనట్లు నటిస్తూవున్నాడు.

ఆ కొంటెచూపులు గమనించి, "నూచారూ, ఇప్పుడెలా వున్నాను?" అంది మూతి వంకరగా వుంచి.

"బేష్, బేష్, చాలా బాగున్నావు, అమర లోకంనుండి అవతరించిన అప్సరసకంటె వేయిరెట్లు అందంగా వున్నావు."

"వేళాకోళం"

"కాదు, కాదు, నీతోడు, ముమ్మాటికీ నిజం."

"ఇహీహీ___"

"అహహా___"

అప్పటి వారిద్దరి కులాసా, ఆనందం వారికే తెలియాలి.

[మిగత వచ్చేసంచికలో]

కల్పితం :

# జోగయ్యా మూడో పెళ్లి ★

• రచన :
... ధవళేశ్వరపు నరశింహమూర్తి ...

"ఉండండి మీకోసం మంచి మంచి టిఫిన్లు స్పెషలుగా తయారుచేసా."

"చేసేవేమి టిఫిన్, దానికీ పూరించడ మెందుకు?"

"నే నూరిస్తున్నానా, ఏమి చమత్కారం, నన్ను చూచి మీరు—"

అని ఆమె కులాసాగా నవ్వుతూ, అంతకు ముందు చేసివుంచిన ఉప్మా పెసరట్ తీసుకు వచ్చి అతని ముందున్న బల్లపై వుంచి. అతని సరస బెంచిమీద సధిష్ఠించింది సాహసించి.

అతను కొంచెం ఎడంగా తప్పుకుంటూ వుంటే, ఆమె కూడా అనుసరిస్తూ వుంది. ఆమె చేసే ప్రతీపని చూస్తూవుంటే, అతనికి చాలా హాయ్‌గా వుంది. కాదూ మరి?...... ...ఆడది, ఇట్టిపనికిఊ, అనకనే పోవాలి గాని, ఊ, అందీ అంటే, హద్దూ పద్దూ వుంటుందా?

"తినండి మీకోసమే"

"నీవు కూడా తీసుకో?"

"తమ మాట కాదంటానా, ఎందుకు తిననూ"

అని ఇరువురూ కులాసాగా తిని, ఆనందంగా కఫీ త్రాగారు.

ఆపని అయేసరికి, అంతకంతకు రెండు శరీరాలు దగ్గరగా చేరుకున్నాయి.

"మిమ్మల్ని చూస్తుంటే, నా కదేంటో కులాసాగా వుంటుంది" అందావిడ వారగా చూస్తూ.

"ఒళ్ళుకూడా మరుస్తావనుకుంటా" అని అతడన్నాడు నవ్వుతూ,

ఆమె జారిపోయిన పైటను సర్దుకుంటుంటే అడ్డుతగిలి "ఓస్, యిందాకటికంటేనా? నే నప్పుడు చొరవగా చనువుతో యింట్లోకి వచ్చి నిన్నుచూసినందుకు మరేమీ అనుకోవు కదూ, పార్వతీ"

"ఛా, అవేంమాటలు అనుకునేరకమైతే, యింతవరకూ నడుస్తుందీ"

"ఏమోలే ఆడవారు బలే యుక్తిపరులు"



"మీ మగవారికున్న గుణమే అది"

"మరేమీ అనుకోలేదని ఒట్టెయ్యి. అప్పుడు నేను నమ్ముతా"

"ఇదిగో ప్రమాణంచేసి చెపుతున్నా. ఇంతవరకూ, నా నగ్నసౌందర్యము ఎవరికళ్ళా పడలేదు, చిన్నప్పుడు నాతల్లిదండ్రులు తప్ప, నేడు మీకళ్ళలో పడింది. మీరు చూడలేదా ఏం?" అంది ముఖం, ఆయన ప్రక్కకు త్రిప్పుతూ.

"అయితే నీ అభిప్రాయం ఏంటో — చెపుతావా"

"ఇంక మనిద్దర మొకటే—" అని అంటూ ఆమె పెద్దగా నవ్వింది.

"ఎందుకు ఆ కులాసా, మీ ఆయన వున్నారంటివే"

"ఉన్నారు—వుంటేమాత్రం ఏమి లాభం, పేరుకు ఏదో మంగళసూత్రధారణ జరిగింది. ఆయన నాకు మొగుడు — నే నాయనకు పెళ్ళాన్ని — వయసు మళ్ళిన భర్తతో ఏ కాంత వ్యవహరిస్తుంది. మీరే చెప్పుదురూ?"

"నిజమే" అన్నాడు ముక్తసరిగా.

"ఈవేళ ఫస్టునైటా? సెకండా?......"

"సెకండునైట్"

"అటయితే యిక్కడనే మీల్సుతీసు కుందురు గాని"

"నా తల్లి దండ్రులు కోప్పడతారు"

"ఆపాటి చెప్పడానికి లిబర్టీ లేదా?"

"చెపుతాంగాని,—"

"ఏమిటా సందేహం?"

"ఏముంది. ఇక్కడ భోజనంచేస్తే—"

"ఏం మేము ఏమైనా తక్కువవాళ్ళమా? లేక కళావంతుల మనుకున్నారా?" అంది కాస్త కోపంతో!

"అబ్బే అది కాదు. కులాన్ని గూర్చి మరోదాన్ని గూర్చి కాదు".

"మరేమిటో?—"

"అనవసరంగా నీకెందుకు శ్రమ కలిగించడమా, అని"

"చాలా బాగా సమర్థించారండి. ఎందుకు శ్రమపడకూడదు. ఇదంతా మీకోసమే" అంటూ పార్వతి వరద బుగ్గమీద వ్రేలితో చిన్న దెబ్బ వేసింది. అతడు కూడా ఆమె చెక్కిళ్ళను ఓసారి కిస్ గొన్నాడు.

"ఏమంటారు, భోజనానికి ఎరేంజి చేస్తా"

"సరే కాదంటానా, శ్రీవారి ఆతిథ్యము"

ఆమాట వినగానే ఆమె వంటప్రయత్నములో వంటయింటిలోనికి పోయింది. తడవ, తడవకు, అతనివద్దకు వచ్చిపోతూ, అతన్ని నవ్వించి, పిచ్చివానిగాచేస్తూ చల్లగా ఓగంట సేపటికి వంట పూర్తిచేసింది.

"వంటయింది స్నానంచేద్దురుగానిరండి" అని యింటియిల్లాలు యింటి యజమానిని పిల్చినట్లు ఆయింటి గృహిణి అతన్ని పిల్చింది. అతనికి నవ్వు ఆగిందికాదు. నవ్వితే ఏమనుకుంటుందో అని, ఆ నవ్వును లో లోపలనే యిముడ్చుకున్నాడు.

"పూరుకున్నా రేం? లేవండి" అందావిడ.

"ఇదిగో వస్తున్నా" అని డ్రస్సు మార్చుకోవడంలో తను తెచ్చిన శారీపొట్లం జ్ఞాపకం రావడం, వీధి చావడిలోకివెళ్ళి శారీ జాకెట్ గల పొట్లం తెస్తుండడములో, యింకా అతనేమి చేస్తున్నాడో అని పార్వతి గాబరాగా ఎదురుగా వచ్చింది. ఇదేమిటండోయి అని ఒహో చీరా, నా కోసమేనా? తెండి అని బలవంతాన అతనిచేతినుండి ఆమె లాక్కుంది అదే శుభసమయం అన్నట్లు.

గోడనున్న గడియారం ఠంగ్, ఠంగ్, మంటూ పన్నెండు గంటలు మ్రోగింది.

"తెండి తర్వాత మాట్లాడుదాం, యిప్పటికే చాలా ఆలస్యమయింది", అని ఆమె స్వయంగా డ్రస్సు మార్పించి పంచ కట్ట పెట్టింది. ఆమె చేస్తున్నపనికి అతనికి సిగ్గేస్తున్నా బయటకు ఏమీ అనలేదు, ఇద్దరూ సబ్బు తుండుగుడ్డ తీసుకుని స్నానాలగదిలో జొరబడ్డారు. ఆమెయే స్వయంగా దగ్గరుండి నీళ్ళుపోసింది సబ్బురుద్దింది.

"నే రుద్దుకుంటా" అని బలవంతాన ఆమె చేతిలోని సబ్బును లాక్కుందుకి ప్రయత్నించాడు గాని—

లాభం లేకపోయింది.

అలానే వారిద్దరి స్నానాలు పూర్తి అయింది. భోజనం ఏర్పాటుచేసింది. అతను తిన్నపిమ్మట అతనికి ప్రక్క అమర్చింది. అతను పోయి పరున్నాడు.

## ప్రకటన

చిత్రగుప్త చందాదారులు ఆఫీసుకు ఉత్తరాలు వ్రాయునపుడు తమ చందా నంబరు తప్పక తెలుపవలయును. అలాగుచేసిన ప్రత్యుత్తరము త్వరలో బడయగలరు. తమ చందా నంబరు తెలుపనపుడు ఆఫీసు ఉద్యోగులకు వృధా శ్రమయు, కాలయాపన జరుగుచుండును.

మేనేజరు,
చిత్రగుప్త ఆఫీసు.

ఆమె కూడా భోజనముచేసి, యిల్లు చక్కపెట్టుకొని, ఆ చేరువనే పడుకుంది. అలాగా యిరువురూ హాయిగా నిద్రపోయారు.

ఇలాగే ఒకటి-రెండు-మూడు, గంటలు గడిచినవి.

వరద నిద్రనుంచి లేచి 'పార్వతీ' అన్నాడు.

"ఏమండి అప్పుడే లేచా రేం? ఇంకా సేపు పడుకోండి."

"మరి నిద్రరాదు, టైమెంత?"

"మూడు ఇరవై ఎందుకు?"

ఇంటికి పోతా"

"ఏమిటా తొందర సెకండు నైట్ గా"

"అయితేమాత్రం అమ్మ నాన్నతో చెప్పవద్దూ."

"చెప్పకపోయినా సరే ఉండాలి"

"ఎందుకోసం అంత ఉబలాటం"

"నాకేగాని, మీకు లేదు గామోసు."

"నాకూ వుంది వుంటేమాత్రం."

"పోనీ, నాగురించైనా వుండండి."

"అలాగే గాని, టీ, చేద్దూ"

"ఓ అదెంతసేపు నిమిషం" అని లేచి పార్వతి వంటయింటికిపోయి, టీ కాచింది, ఆమె తిరిగి మళ్ళీ వచ్చేసరికి, వరద మంచం మీద మళ్ళీ నిద్రపోయాడు.

ఆమె అది చూచి అతనికి నిద్రాభంగం కలిగించుటరాం యిష్టంలేక, అతని ప్రక్కనే కూర్చుంది.

అతను గుర్రుపెట్టి మరీ నిద్రపోతున్నాడు.

ఆమె అతని స్నేహాన్నిగురించి, ఆనాటి రాత్రికి జరగాల్సిన విషయాల్ని గూర్చి ఆలోచిస్తూ ఎంతసేపని కూర్చుంటుంది.

అతనిప్రక్కగా ఆమె ఒరిగింది. ఆమెకూ చిన్న మగత నిద్ర ఆవహించింది. కాస్సేపయాక, వరద లేచి చూసేసరికి, ప్రక్కనే పార్వతి పడుకోవడం తన గుండెల్లో దడ బయలుదేరింది గాని అధైర్య పడలేదు. అలాంటి సమయాలలో గుండె పడనిస్తుందా?

ఆమె గాఢనిద్రలో వెల్లకిలా పరుంది. ఆమెను ఓసారి విమర్శగా పరికించాడు. ఆమె అవయవాలు అతన్ని పిచ్చివానిగా చేసి వేసేయి. అతడు తన ఉద్రేకాన్ని అణచుకోలేకపోయి, వక్షోజంమీదుగా చేతులు పోనిచ్చాడు. ఆమె ఆ స్పర్శకు ఉలిక్కిపడిలేచి పైట సర్దుకుని, అతని చూసేసరికి ఆమెకు మనసు చెలించింది గాని, పగటిపూట—అతనేమి చేస్తాడు. ఆమె భావం అతనికెట్లా తెలుస్తుంది.

ఇరువురూ రెండు నిమిషాలపాటు నిశ్శబ్దత వహించారు.

"పార్వతీ చాలా గొప్ప నిద్రలో వున్నావులా వుంది. నావల్ల నీ నిద్ర కంతరాయం కలిగిందనుకుంటా"

"ఏమి నిద్రో పోనిద్దురూ పాడునిద్ర అని టైముచూస్తే 4-50 అయింది. చాలా ఆలస్యమైంది. నేను టీ తయారుచేసి తిరిగివచ్చేసరికి మీరు మంచి నిద్రలో వున్నారు. లేపుటకు మనస్కరించక మీప్రక్కచేరి కూర్చున్నా.

అలా ఎంతసేపు?—మీప్రక్కనే నిద్ర వచ్చింది. తిరిగి యిదిగో యిప్పుడు తెలివి వచ్చింది. ఉండండి టీ త్రాగాక మాట్లాడుదాం"అని ఆమె అంతకుముందు చేసి థర్మాప్లాస్కులో వుంచిన టీ తెచ్చింది.

అతనూ, ఆమె ఆప్యాయంగా త్రాగారు.

అనంతరం ఆమె "మీ రిక్కడనే కూర్చోండి. నేను స్నానంచేసి త్వరగా వస్తా. నేనూ, మీరూ కలిసి, సినీమాకి వెల్దాం".

"ఇప్పుడేం సినీమా లెద్దూ "డబలాఫ్"లో వెల్దాం, మరేమీ అవస్థపర్చకు"

"సరే మీయిష్టం, రాత్రికి భోజనంచేసి, యిక్కడినుండే స్టేషనుకు వెల్దురుగాని, ఏం" అంది కనుబొమ లెగరేస్తూ.

"అలాగే"

అని అతననడమే తడవుగా ఆమె స్నానానికి పోయింది. అతనా చేరువనున్న పడకటింటి ముచ్చట్లు అనే పుస్తకంతీసి తిరగవేస్తున్నాడు.

ఓ పావు గంట గడచింది.

ఆమె స్నానం పూర్తిచేసుకుని వచ్చింది. అదే సమయమని తను తెచ్చిన చీర కట్టుకోమని బలవంతంచేసేడు, ఆమె కూడా తప్పనిసరిగా కట్టుకుంది. ఇద్దరూ కాస్సేపు ప్రేమ సయ్యాట లాడుకున్నారు. అనంతరమామె మీల్సు ఏర్పాటులో కి చె న్ రూంలోనికి పోయింది.

అతను ఆ పుస్తకాన్ని తిరగవేస్తున్నాడు. గడియారంలో చిన్నముల్లు ఒక అంకెనుండి మరొక అంకెను చేరింది. పార్వతి వంట ముగించుకొని వరదను చేరింది.

"ఏంటండోయ్, పడకటింటి ముచ్చట్లు వల్లెవేస్తున్నా రే? మీకు తెలియకపోతే, నే చెపుతాలెండి, భోజనానికి దయచెయ్యండి!" అని అతన్ని చేయిపట్టుకుతీసుకెళ్ళి, కూర్చోబెట్టి రెండు కంచాల్లో అన్నం కూర వగైరా వుంచింది.

ఇద్దరూ కులాసాగా రాత్రి భోజనాలు కావించారు.

స్నేహం కలిసి కొంతిన్నర దినాలు గడచినా, వారిద్దరిలో, ఏదో ప్రబలమైన కరెంటుందో, ఒకర్ని వదలి ఒకరుండలేక పోతున్నారు ఏమిటో యిదంతా.

ఆరాత్రి వారిద్దరి ఆనందం వర్ణనాతీతం, తేములములను సేవించారు. కులాసా దీర్ఘ మాట్లాడుకున్నారు. నడియౌవన బిగిలో వున్నారు. ఇద్దరి మనసులు చలించాయి. అతడామెను హృదయానికి గాఢంగా హత్తుకొన్నాడు. ఆమెకూడా అతని కౌగలిలో వాలి సోలింది.

ఒకర్ని మరచి మరొకరు.

గాఢ పరిష్వంగములో లీనమయ్యారు.

ఇరువురూ అలసి నిద్రాదేవివొడిలో లీనమయ్యారు.

కాలం యథావిధిగా తన పని చూచుకుంటుంది.

ఇంకా, యింకా,

యీలాంటి మార్పులెన్నో అని, గడియారం కూడా పదినొక గంటకొట్టింది, వరద తెలివి తెచ్చుకొని పార్వతిని లేపి, 'నే వెళ్ళివస్తా.'

"మళ్ళీ ఎప్పుడు తమ దర్శనం."

""ఎల్లుండి, ఏదీ ఓ స్వీట్ కిస్" అని ఆమెబుగ్గలను రుచిచూశాడు.

"పోదురు, ఈలాంటి వాటివల్ల ఏం ఆనందం కలుగుతుంది."

"మరి దేనివల్ల తీరుతుంది."

"ఇందాకటిలా..."

"అబ్బో—మళ్ళీనా?"

"..................."

ఆ ఇరువురి మనస్సులు సంతృప్తిని పొందాయి. ఇరువుర ఆనందాన్ని అనుభవించారు. తర్వాత అతను డ్యూటీకి వెళ్ళిపోయాడు.

కాలంచేసే మార్పులు యిలాంటివని ఎవరికి తెలుస్తుంది.

[మిగత వచ్చేసంచికలో]




బాలసుధ

నేటి బాలపాపలే రేపటి పౌరులు. బాలపాపలే దేశానికి సంపద.

వారి ఆరోగ్యమే దేశానికి ఐశ్వర్యం.

అట్టి బాలపాపల బలారోగ్యాన్ని పెంపొందించే మిఠాయివంటి తియ్యని మందు. ఇదిమలయాళ మూలికలచే తయారుచేయబడినది. దుర్బలులైనవారు మేహకాకచే బక్కచిక్కినవారు గజ్జి తీట గజ్జి అజీర్తివాయువుతో పొడిదగ్గుతో మలబద్ధకంతో విరేచనాలతో నీటిచురుకుతో బాధపడు బాలబాలికలచే ఈమందు సేవింప చేయడంవల్ల ఆ వ్యాధులన్నీ నయమై వారు పుష్టితుష్టి పొంది బాగుగా యెదుగుదురు. ఎట్టి దుర్గుణత లేనివారుకూడ దీనిని నిరభ్యంతరముగా వాడవచ్చును. దీని సేవతవలన వారికి రక్తపుష్టి హెచ్చి జ్ఞాపకశక్తి పెంపొందును. చదువుకొను బాలబాలికల మెదడుకు రసాయనంగా వుంటుంది.

3 ఏళ్ల బిడ్డనుండి వాడవచ్చును. టిన్ను 1-కి రు. 3—0—0

ధనలక్ష్మి అండు కో., :: సాకారుపేట పోస్టు, :: మదరాసు.